

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 17 జులై 2025

పేజీలు 8


## గురుకుల పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తాం

### - విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

### - తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** గురుకుల పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించి సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్ సాధించాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి దేవపట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలియజేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం అక్కడే చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణతోకూడిన చక్కటి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. వెనుకబడిన ప్రతి సబ్జెక్టులను మెలకువలు నేర్పించి మంచి మార్కులు సాధించేలా చూడాలన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.




## టిడిపికి ప్లస్సా...మైనస్సా...




- సంస్థాగత ఎన్నికలతో గ్రామాల్లో చిచ్చు,,,
- పదవుల కోసం పోట్లాటలు,,
- అధికారం ఉన్న సమయంలో అనవసర యత్నాలు అంటున్న తమ్ముళ్లు,,,
- గ్రామాల్లో సొంత పార్టీలోనే విభేదాలు,,,
- ప్రతి చోటా ఇదే తంతు,,

**దారిది పోయే వారిని గెలికి మరి ఎగిరి తన్నించుకోవడం అంటే ఎలా ఉంటుందో ప్రస్తుతం టిడిపి పరిస్థితి కూడా అలాగే ఉంది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడంతో ఏడాది పూర్తయిన తర్వాత ఇప్పుడు టిడిపి సంస్థాగత ఎన్నికలు అని చెప్పి గ్రామాలలో తెలుగు తమ్ముళ్ల మధ్యలో చిచ్చుపెట్టిందనే చెప్పాలి. సంస్థాగతంగా బలోపేతం చేసుకునేందుకు టిడిపి అధిష్టానం ఆలోచన బాగానే ఉన్నా ప్రస్తుతం అధికారం ఉండడంతో ఆశావహులు ఎక్కువై సంస్థాగత ఎన్నికల కాస్త సమస్తము మునిగిపోయే ఎన్నికలా పరిస్థితి తయారయింది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎక్కడైనా వర్గాలుగా ఉన్న పార్టీలోని వ్యక్తులను కలుపుకొపోయేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తారు. అయితే ప్రస్తుతం అధికారం వచ్చిందనే ఆనందంలో సంవత్సరం గడిచిపోయి తమకు ఏమీ జరగలేదు అని నిరుత్సాహపడుతూ ఉన్న తెలుగు తమ్ముళ్లకు సంస్థాగత ఎన్నికల పేరుతో టీడీపీ ఇచ్చిన అవకాశం తో గ్రామాలలో పెత్తనం కోసం తెలుగు తమ్ముళ్ళ మధ్య చిచ్చు రాజేసే పరిస్థితి తయారయింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంస్థాగత ఎన్నికలలో మండల అధ్యక్షులతో పాటు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ అధ్యక్షులు, ఇలా సంస్థాగతంగా ఉన్న అన్ని పదవులను భర్తీ చేసేందుకు అబ్జర్వర్లను నియమించి ఎన్నికల నిర్వహిస్తున్నారు. అయితే టిడిపి అధికారంలో ఉండడం అనేక నియోజకవర్గాలు, అనేక మండలాలలో పదవులు తమకి కావాలంటే తమకి కావాలంటూ తెలుగు తమ్ముళ్లు గ్రూపులుగా విడిపోయి రచ్చ రచ్చ చేస్తున్నారు. అయితే అబ్జర్వర్లు కూడా ఆ నియోజకవర్గ ఇన్చార్జిల మాటనే అనుసరిస్తూ కొన్ని నియోజకవర్గాలలో ముందుకు వెళు ్తుండడంతో రచ్చ కాస్త బజారుకు ఎక్కుతుంది. మరి సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకునేందుకు గ్రామస్థాయి

మిగతా 2లో

## ఉద్యోగం అంటే లంచం కాదు..

### -సేవే లక్ష్యం కావాలి!

### -ప్రజల సేవే పరమ ధర్మం.. రాజకీయ నాయకుల తొత్తులుగా మారొద్దు

### -పార్టీలు వస్తాయి పోతాయి.. కానీ ప్రజల జీవితం శాశ్వతం

### -లంచాలకు బానిసలుగా కాక సేవకు పూనుకోవాలి

**వీరబల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగుల ధోరణులు ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయి. చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ప్రభుత్వ పథకాల సాయంతో ఉన్నత విద్యను పూర్తిచేసి, ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందిన వారు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరిస్తున్నారు. ఉద్యోగంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షలను, ఆశలను అణచివేస్తూ, కేవలం ధన సంపాదనే లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. ప్రతి కార్యాలయంలో నూ, ప్రతి శాఖలోనూ, ప్రతి స్థాయిలోనూ లంచాల మార్గంలో పయనిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. ప్రజలు తమ కష్టాల నొప్పులను చెప్పుకోవడానికి అధికారుల గదుల చుట్టూ తిరుగుతూ చివరికి లంచాల బారిన పడుతున్నారు. ప్రజల సేవ చేయాల్సిన ఉద్యోగులు, రాజకీయ నాయకుల స్వార్ధానికి బానిసలుగా మారి ప్రజలను మోసం చేస్తున్నారు. చిన్న చిన్న పనులకు వేల రూపాయలు, కొన్నిచోట్ల లక్షల రూపాయలు వసూలు చేయడం అనవాయితీగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలు పేరుతో లంచాలు కుండుపోతున్నాయి. ఏప్రభుత్వ పథకాన్ని




మిగతా 2లో

## మంచి చేస్తాం...మార్పు తీసుకొస్తాం...

### -ప్రజా ప్రయోజనాలే లక్ష్యం,,,

### -చవనవారిపల్లిలో సుపరిపాలన తొలి అడుగు

### -రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట, మేజర్న్యూస్:** రాజంపేట టిడిపి కార్యాలయం మంచి చేస్తాం మార్పు తీసుకువస్తాం, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు. బుధవారం

మిగతా 2లో



## వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ప్రధాన వైద్యులు శేఖర్ రెడ్డి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ని హెచ్ డబ్ల్యూ సి నందు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు శేఖర్ రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ మంచి పోషకాహారం తీసుకోవాలని పాలు గుడ్లు ఆకు కూరగాయలు మాంసం తీసుకోవాలని అలాగే గర్వ వాపు రాకుండా రెండు రోజుల టీడీపీకి వేసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పిటల్ నందు కాన్పు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసిపి మండల స్థాయి విస్తృత సమావేశం

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని ఆరెమ్మ గుడి దగ్గర నేడు సాయంకాలం 3 గంటలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి, రైతు విభాగ అధ్యక్షులు ఆరం రెడ్డి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు జరగబోయే మండల స్థాయి సమీక్ష సమావేశానికి రాజంపేట శాసనసభ్యులు అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైయస్సార్సీపీ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరవుతారని అలాగే ఈ కార్యక్రమానికి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జడ్పిటిసి, సర్పంచులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు, పార్టీ మండల కమిటీ సభ్యులు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తప్పకుండా హాజరుకావాలని తెలియజేశారు.

## గిరిజన కుటుంబాలకు దిక్కేవరు ?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం రెడ్డిపల్లె చెరువు కట్టపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది యానాదుల కూలీలు దుర్మరణం చెందారు.గిరిజనలైన పేద కుటుంబాలకు దిక్కేవరు అని కొంతమంది స్థానికులు ఆరోపిస్తున్నారు .ఈ విషయం మీద జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని పి. తేజస్విని కోడూరు మండలం శెట్టిగుంట యానాది కాలనీ వాసులు నలుగురు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి బుధవారం పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం ఇప్పించేదానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వారి తల్లిదండ్రులు కోల్పోయిన బాధలను దిగమింగుకుంటూ ఉంటున్నారని గ్రామంలోని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని ప్రజలు చనిపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించటానికి ఎవరూ ముందుకు రాలేదని వారు విచారాన్ని వెలిబుచ్చారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే పోర్డ్ సంస్థ సంకల్పం

**- 81 మందిని బడిబాట పట్టించిన సంస్థ ప్రతినిధులు**

**- పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ హర్షం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే పోర్డ్ సంస్థ సంకల్పమని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం మరియు మదనపల్లి పట్టణంలో బాల కార్మికులు,బడి మానేసిన బాల బాలికలను పోర్డ్సంస్థ గుర్తించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు 28మంది బాల కార్మికులను,53 డ్రాపౌట్లను గుర్తించి వారి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారందరిని బడిబాట పట్టించడం జరిగిందని ఆమె తెలిపారు.ఇందులో పెద్దమండ్యం మండలంలో 22 మంది డ్రాపౌట్స్,11 మంది బాలకార్మికులు,మదనపల్లిలో 31 మంది డ్రాపౌట్స్,17 మంది బాల కార్మికులను గుర్తించడం జరిగిందన్నారు.వీరిని బడికి పంపడమే కాకుండా వారికి 18 ఏళ్ళ వయస్సు వచ్చే వరకు వారు చదువు కొనసాగించేలా పర్యవేక్షణ,వారి తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఈ ప్రకియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.బాలబాలికల 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్యను అభ్యసించాలని అప్పుడే వారికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.అదేవిధంగా చదువుకుంటూ బడి,కాలేజీ మానేసి చాలా కాలమైన వారిని గుర్తించే పనిలో ఉన్నామని,10 మరియు ఇంటర్ చదువుతూ మధ్యలో మానేసిన వారు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాపించడానికి కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం కలికిరి పోలీస్ స్టేషన్ రోడ్డులోని అలీ ట్రేడర్స్, శిరి ఆగ్రో మార్ట్ ఎరువుల షాపులలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ మరియు వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అలీ ట్రేడర్స్ లో 12 ఎం టి ఎస్ ఎరువులను వాటి విలువ 2.31 లక్షలు, శిరి అగ్రో మార్ట్ లో 0.95 ఎం టి ఎస్ లో 0.725 లక్షలకు సేల్స్ రద్దు చేయడం జరిగింది. అలాగే స్థానిక క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా నిలువ ఉన్న 92,031 విలువ గల ఎరువులు మరియు పురుగు మందులు సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఏ.డి.ఏ, ఏ.ఎన్ ఎల్లప్ప, విజిలెన్స్ డిపార్ట్మెంట్ తిరుపతి సి.ఐ.ఎస్ చంద్రశేఖర్ మరియు వ్యవసాయ అధికారులు ఎం హేమలత, ఎన్.పవన్ కుమార్, వీఆర్ఓ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## మంచి చేస్తాం...మార్పు తీసుకొస్తాం...



**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట మండలం చవనవారిపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ లు పైపు దగ్గర నుండి ప్రతినెల ఒకటవ తేదీనే అందిస్తున్నామని,తల్లికి వందనం పేరుతో ప్రతి పిల్లకి ఆర్థిక సహాయం, డీఎస్సీ తో యువతకు ఉద్యోగ అవకాశాలు,పరిశ్రమల ఏర్పాటు తో వేల మందికి ఉద్యోగాలు,దీపం పథకం,ఇలా ప్రజా ప్రయోగాలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని,మంచి ప్రభుత్వం కు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటయ్య నాయుడు ,కన్వీనర్ నారాయణ, రాజంపేట రూరల్ మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, గీతాంజలి రమణ, మాజీ ఎంపీటీసీ చంద్ర, సురేంద్ర నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత నాయకుడు పరుశురాం, యువ నాయకుడు పవన్ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సుబ్బరాయుడు, తలపునేని శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం అంటే లంచం కాదు..



**(మొదటి పేజీ తరువాయి)**అయినా అమలు చేయించుకోవాలంటే పేదలు దోపిడీకి గురవుతున్నారు. ఉద్యోగులు తమ బాధ్యతను మరచిపోతున్నారు. పార్టీల కోసం కాక ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యతను విస్మరించడంలో శ్రమిస్తున్నారు. రాజకీయ నాయకులు వస్తారు పోతారు కానీ ప్రజల ఆకలి, బాధలు ఎప్పటికీ మారవు. ప్రజల సేవే ప్రభుత్వ ఉద్యోగి నిజమైన లక్ష్యం కావాలి. పేద ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికైనా ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. వృద్ధులు, వికలాంగులు, బడుగు బలహీన వర్గాలవారు కనీస అవసరాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం డబ్బు సంపాదన కోసం దోపిడికి దిగుతున్నారు. ప్రజల జీవితం లో వెలుగు నింపే ఉద్యోగులే ఇప్పుడు వారి కన్నీళ్లకే కారణంగా మారారు. లంచాలకు బానిసలుగా మారడం ద్వారా వారు తమ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. ఈ ధోరణి మారాలి. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గుర్తించాలి. తాను చదివిన ప్రతి అక్షరం పేద ప్రజల శ్రమ వల్లే సాధ్యమైందని తెలుసుకోవాలి, తన ఉద్యోగం వెనుక వేలాది మంది పేదల ఆకాంక్షలు ఉన్నాయని గుర్తించాలి. ప్రజల సేవే పరమ ధర్మంగా భావించి నిజాయితీగా పనిచేయాలి.. లంచాల బాటను విడిచి, స్వార్ధాన్ని వదిలి, ప్రజల పక్షాన నిలబడాలి. ఇది తమ వ్యక్తిగత మార్గదర్శకంగా కాకుండా సమాజాన్ని మార్చే శక్తిగా ఉండాలి. ప్రజల అశలు చీల్చే ఉద్యోగులు కాకుండా, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే ఉద్యోగులుగా మారాలి. ప్రతి పనిని వృత్తి నైపుణ్యంతో, నిజాయితీతో, నిస్వార్థంతో చేయాలి. ప్రజల బాధలు చూసి కనీసం మానవతా విలువలు చాటుకోవాలి. పేదల కన్నీళ్లకు తోడుగా నిలబడే హృదయం పెంపొందించుకోవాలి. ప్రజల కోసం పని చేయడం ద్వారానే ప్రభుత్వ ఉద్యోగి జీవితానికి నిజమైన గౌరవం, పరిపూర్ణత లభిస్తుంది. రాజకీయ నాయకుల స్వార్థం కోసం ప్రజలను బలి చేయకూడదు. ప్రజలే రాజులు, ప్రజలే దేవుళ్ళు అనే భావజాలంతో ప్రజల పక్షాన నిలవాలి. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా, పారదర్శకంగా అమలు చేసి పేద ప్రజలకు నిజమైన న్యాయం చేయాలి. లంచాలు వదిలి సేవా మార్గాన్ని ఎంచుకుంటేనే సమాజం మారుతుంది. ప్రతి ఉద్యోగి మారితేనే వ్యవస్థ మారుతుంది. పేదల ఆశలు చిగురించేందుకు ఇదే మార్గం. ప్రజల ఆశలను నిలబెట్టే బాధ్యత ఉద్యోగులదే. ఈ మార్పు కోసం ప్రతీ హృదయం స్పందించాలి..

## టిడిపికి ప్లస్సా,,,, మైనస్సా,,,

**(మొదటి పేజీ తరువాయి)**నుండి సరైన నాయకులను కార్యకర్తలను ఎంపిక చేసుకునే క్రమంలో ప్రస్తుత సమయంలో టిడిపి తప్పటడిగే సిందని పలువురు తెలుగు తమ్ముళ్లే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ముందు నుయ్యి,, వెనుక గొయ్యి,,,**

సంస్థాగత ఎన్నికల్లో గ్రామాలలో చోటుచేసుకుంటున్న విభేదాలు టిడిపికి ముందు నుయ్యి , వెనుక గొయ్యి అనేలా పరిస్థితి తయారయింది. ఎందుకంటే పైకి ఐకమత్యంగా తెలుగు తమ్ముళ్లు ఉన్నట్లు నటిస్తున్న లోలోపల మాత్రం తమకు పదవులు కావాలని ఆశ ప్రతి ఒక్కరికి ఉంటుంది. మరి ఒకరికి పదవి ఇస్తే వారు ఆ వర్గం వారు, ఆ పార్టీ నుంచి వచ్చారు, గతంలో పార్టీలో ఎందుకు పనిచేయలేదు, తమకేం తక్కువ అనే మాటలే చాలా ప్రాంతాలలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాలలో సంస్థాగతం ఎన్నికల కార్యక్రమాలను రసాభాస మధ్య పూర్తి చేసే పరిస్థితి దాపురించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే అధికారం ఉన్న సమయంలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన పరిస్థితుల్లో టిడిపి గ్రామాలలో సొంత పార్టీలోనే చిచ్చుపెట్టుకునేలా కనిపిస్తుందనీ పలువురు తెలియజేస్తున్నారు. అంటే తమ కొంపకి తామే నిప్పు పెట్టుకుని తిరిగి తామే ఆర్పుకునేందుకు సమయం అంతా వెచ్చిస్తే మాత్రం రాబోయే కాలంలో గడ్డుకాలం తప్పదు. ప్రస్తుతం అధికారం ఉంది కాబట్టి నాయకులు ఎగబడుతున్నారు కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం చాలామంది నాయకులు పదవులు తీసుకోమంటే మాకెందుకు అని వెనకడుగు వేసిన వారే. మరి అధికారం లో ఉండగా సంస్థాగత ఎన్నికల పేరుతో టిడిపి ఏమాత్రం బలోపేతం అవుతుందో చూడాలి.

## హెచ్పీసీఎల్ లో అవగాహన డ్రిల్ ప్రోగ్రాం

### -ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్య



**సిద్ధవటం మేజర్ న్యూస్:**కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట సమీపాన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్లాంట్ లో బుధవారం బాంబు బెదిరింపు పై అవగాహన డ్రిల్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ ఆర్, అడిషనల్ ఎస్పీ రమణయ్య మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల సమయంలో ఉద్యోగస్తులు అప్రమత్తత ను పెంచడం భద్రత ప్రమాణాల చర్యలపై అవగాహన కల్పించామని ప్రతి ఉద్యోగి సమిష్టిగా స్పందించి బాంబు బెదిరింపు అవగాహన డ్రిల్ ప్రోగ్రాం లో ప్రమాదవశాత్తు బాంబు బెదిరింపులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అద్భుతంగా చేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషన్ డిఎస్పి శ్రీనివాసులు, డిపో మేనేజర్, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ నందు బోనాసి వెంకటరమణ అధ్యక్షతన బుధవారం నగర పంచాయతీ కమిటీ ఎన్నిక జరిగింది.ఇందులో అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శిగా వర్ల శివకుమార్,కోశాధికారిగా గుడిపల్లి వెంకటేష్ మరియు కమిటీ సభ్యులుగా డి.శ్రీరాములు, బి.గోపాల్, ఎం.శ్రీనివాసులు, జి.నాగార్జున, సి.రామకృష్ణ,జి.మారతమ్మ, బి.రామలక్ష్మి, ఎన్.సాలెమ్మ, టి.లగుమక్క,ఎన్.శ్రీహరి నగర పంచాయతీ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నగర పంచాయతీ కమిటీ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.వెంకటరామయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీ నగర పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా ముందుంటామని కార్మికులకు ఎల్లవేళలా అండగా,తోడుగా ఉంటామని తెలియజేశారు.ఈ కమిటీ సమావేశంలో నగర పంచాయతీ కార్మికులు జి.వెంకటరమణ,అంజమ్మ,ఎ స్.వెంకటరమణ,బి.రామచంద్ర పాల్గొన్నారు.

## మోకాళ్ళ మీద నిలబడి మున్సిపల్ వర్కర్లు నిరసన



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్లు మరియు ఎంప్లాయిస్ యూనియన్ రాయచోటి సీఐటీయూ రాయచోటి పట్టణ కమిటి అధ్యక్షుడు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు.అలాగే 17 వ తేదీ చలో విజయవాడ సిడిఎంఎ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జి ఓ నెంబర్ 36 ప్రకారం టెక్నికల్ నాన్ టెక్నికల్ కింద జీతాలు ఇంజినీరింగ్ కార్మికులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిస్క్ అలవెన్స్ ఇంజినీరింగ్ కార్మికులు అందరికి వర్తింపు చేయాలన్నారు. జిఓ నెంబర్ 36 ప్రకారం జీతాలు 24500 అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ గ్యాజుటీ అమలు చెయ్యాలని, డిటెరేర్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాల న్నారు. మున్సిపల్ ఇంజ నీరింగ్ కార్మికులు అందరికి నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలి చెప్పులు రెండు జతలు ఇవ్వాలన్నారు. భేషరతుగా సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ సమ్మె లో చెన్నయ్య శేఖర్ దేవా నరసింహులు నాగేశ్వర్ నాయుడు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### - సిపిఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు వద్దంటూ ప్రజలు విస్తృతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మెయిల్ ద్వారా లేఖలు పంపించారు.బుధవారం మదనపల్లి పట్టణంలో విజయనగర్ కాలనీ,శివాజీ నగర్,గొల్లపల్లి ప్రాంతాలలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ క్యూఆర్ కోడ్ ఆధారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసే ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పెట్టాలనుకున్న వైసిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారని,నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని శరవేగంగా అమలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ఒక్కో స్మార్ట్ మీటర్ సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ ఖరీదు ఉంటుందని,దాన్ని ప్రతినెలా వచ్చే కరెంటు బిల్లులో ప్రజలపైనే భారంగా వేస్తారని చెప్పారు.టైమ్ ఆఫ్ ది డే పేరుతో కరెంటు వాడకాన్ని బట్టి కూడా ఛార్జి ఏ రోజుకారోజు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు.సెల్‌ఫోన్లకు రీఛార్జి చేయించుకున్నట్లే కరెంటుకు కూడా రీఛార్జి చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.రీఛార్జి చేసుకోకపోతే కరెంట్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు.ప్రజలకు నష్టం చేకూర్చే ఇలాంటి స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.స్మార్ట్ మీటర్లను బలవంతంగా పెట్టాలని చూస్తే ప్రజలందరూ ఐక్యంగా వాటిని పగలగొట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి,కాలనీ ప్రజలు వెంకటాద్రి,చలపతి, శ్రీరాములు,మహేష్,విజయ్,భాగ్యమ్మ,భాగ్యలక్ష్మి,గౌరి,లలిత,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌పై స్పందన ఎక్కడ..?

- కలెక్టర్ చెప్పిన పనులు జరగని వైనం.
- మంత్రి చెప్పిన మాటలు బేఖాతరు చేసిన తహసిల్దార్.
- కార్యాలయం చుట్టూ తిప్పుకొని ఇప్పుడు కాదుపొండి అన్న రెవెన్యూ అధికారులు.
- సమస్యను కంటికి కనబడుతున్న స్పందన కరువు.
- లాబోదిబోమంటున్న పిటిషన్ దారులు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని అరవపల్లి నా ఇంటి స్థలం మరియు జంబు రవీంద్ర బాబు అనే వ్యక్తి ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్నదని పిజిఆర్‌లో అర్జీ ఇచ్చిన న్యాయం జరగలేదని వేపగుంట సామ్రాజ్ తెలిపారు. వివరాల్లోకెళ్తే... కలెక్టర్ పరిశీలించించేపిన పనులు జరగలేదు. గత సోమవారం నేను మరియు లక్ష్మమ్మ కలసిమా ఇద్దరికి సంబంధించిన ఇంటి స్థలాన్ని జంబు రవీంద్రబాబు అనే వ్యక్తి ఆక్రమించి ఇండ్లు నిర్మించారని అర్జీఇవ్వడం జరిగింది, దానిని పరిశీలించిన కలెక్టర్ మండల తహసిల్దార్‌కు స్థలంవద్దకు వెళ్లి న్యాయమైన పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా తహసిల్దార్ నుండి ఏటువంటి న్యాయం జరగలేదని వారన్నారు. ఈ సమస్యను అదే రోజు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. ఆయన కూడా తహసిల్దార్ కు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన, తహసిల్దార్ మాత్రం వేరు చెప్పినప్పుడు సరే అని అనంతరం సమస్యను వాయిదా పద్ధతి కొనసాగించి నేడు కోర్టు కు పోవాలని సూచించడం జరిగింది అని అర్జీ దారులు వాపోతుతున్నారు.

**కార్యాలయం చుట్టూ తిప్పుకొని ఇప్పుడు కాదు అన్న అధికారులు**

గత కొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్న తమ సమస్యను పట్టించుకోకుండా రెండు రోజులు అగుచూద్దాం అని చెప్పిన అధికారులు నేడు గట్టిగా ప్రశ్నించడంతో ఈ సమస్య మేము పరిష్కారం చేయలేము అని అధికారపార్టీ నాయకుల ఒత్తిడి ఉందని చేపడ్డం విడ్డూరంగా ఉందని అంటున్నారు.

**సమస్య కంటికి కనబడుతున్న స్పందన కరువు**

మా స్థలం అక్రమించి ఇంటిని నిర్మించినట్లు కంటికి కనబడుతున్న స్పందించేందుకు అధికారులు ముందుకు రాకపోవడం దీనికి సంకేతం అర్థం కానీ పరిస్థితి అని అర్జీ దారులు అన్నతున్నారు.

**లబోదిబోమంటున్న పిటిషన్ దారులు**

మండలంలో భూమి ఇళ్లను ఆక్రమించుకొని వాటిని కపాడుటకోసం పార్టీలు మారేవారికి అధికారులు కొమ్ము కస్తున్నారని పిటిషన్ దారులు లబోదిబో మంటున్నారు. మాకు న్యాయం చేయాలంటే మేము కూడా పార్టీ నాయకులతో తిరగలా అని ప్రశ్నిస్తున్నారు.

**తహసీల్దార్ కోర్టులో ఉందనడం విడ్డూరంగా ఉంది : వేపగుంట్‌సామ్రాజ్**

ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్న జంబు రవీంద్ర బాబు తహసిల్దార్ పైనే కోర్టు లో సవాలు చేస్తూ పిటిషన్ వేయడం జరిగింది. ప్రభుత్వ భూమి ఆక్రమించిన వ్యక్తి సర్వే నెంబరు మార్చి కోర్టుకు పోతే దానిని సవాలు చేస్తూ తహసిల్దార్ కోర్టు కు వెళ్లి వేసిన పిటిషన్ తప్పు అని చెప్పాలి కానీ , అదే కాకుండా మమ్మల్ని కోర్టు కబ్బోవమ్మని చెప్పడం ఏమిటో అర్థం కాలేదని వేపగుంట సామ్రాజ్ అన్నారు. అధికారులు పై నాయకులు ఒత్తిడి తెచ్చి సామాన్యులకు న్యాయం చేయకుండా చేస్తున్నారు అని అన్నారు.

## ఎస్.జె.డబ్ల్యూ హెచ్.ఆర్.సి చైర్మన్ పూర్ణ చంద్రరాజు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు : సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ గా ఆర్. పూర్ణ చంద్ర రాజును బుధవారం కడప జిల్లా కార్యాలయంలో జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను కాపాడుకోవడం మన అందరి భాద్యత అన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ఎవరూ కూడా కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చూడాలన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ప్రతి ఒక్కరి జీవన విధానానికి ఆటంకం కలిగించే విధంగా చేయకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకోవాలని సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు పూర్ణ చంద్ర రాజు నిత్యం అందుబాటులో ఉండి సహకారం అందించాలని సూచించారు. అనంతరం పూర్ణ చంద్ర రాజు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ కి తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటానని, నిజమైన భాదితులకు తన వంతు సహకారం అందిస్తానని, భారత రాజ్యాంగానికి, చట్టానికి, సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దాంతాలకు కట్టుబడి విధులు నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనమైన వీడ్కోలు



**నందలూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హై స్కూల్ ప్లస్) లో పనిచేస్తూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో వేరువేరు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు బుధవారం సాయంత్రం ఘనమైన వీడ్కోలు పలికారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎఫ్ ఎ సి) గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మీరు పని చేసిన కాలంలో పాఠశాలకు అందించినటువంటి సేవలు మరపురానివని, విద్యార్థుల మరియు పాఠశాల అభివృద్ధికి మీరు చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని, ఎక్కడ పనిచేసినా బాలల ఉజ్వల భవిష్యత్తుపై పాటుపడి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిలాషించారు.బదిలీపై వెళ్లిన ఖాదర్ బాషా, శిల్పి ఆనందాచారి, బి రవి శంకర్ రెడ్డి, తులసీ స్వర్ణలత, రమణమ్మ, ప్రమీలా రాహేల్, ఆఫీస్ సబార్డినేట్ ఇర్ఫాన్ లకు వీడ్కోలు పలికారు. అనంతరం వీరి స్థానంలో పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, రాజేంద్ర, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, సుమలత, ఆఫీసు సబార్డినేట్ నాగలక్ష్మిలకు శాలువా కప్పి, పూలు పండ్లు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా గొంటుముక్కల వెంకటరమణ, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, పి విజయ కుమారి తదితరులు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విజయకేతనం



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయిఇంజనీరింగ్ కళాశాల(అటానమస్ ) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తపస్విని 94.3 శాతం తో మొదటి ర్యాంకు ,పి.లక్ష్మీదేవి 87.3 శాతంతో రెండవ ర్యాంకు బి.అంజలి 86.6 శాతం తో మూడవ ర్యాంకు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి ఎస్. సనా 92.6 శాతంతో మొదటి ర్యాంకు, కే. యోగ దీపిక 91.6 శాతంతో రెండవ ర్యాంకు , బి. నవ్య 91.5 శాతంతోమూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, నాక్ బి ప్లస్ అటానమస్ హోదాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ మరియు ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలనిసూచించారు.ప్రతిభకనబరిచినవిద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకట రమణ,సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, కంప్యూటర్సైన్స్అండ్ఇంజనీరింగ్విభాగాధిపతిశుభహాన్,ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్విభాగాధిపతికరుణాకర్అధ్యాపకులు అభినందించారు.

# విద్యార్థుల విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

– రుచికరమైన ఆహారం అందించాలి – పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి – పెనగలూరు తహసిల్దార్ అమరేశ్వరి



**పెనగలూరు,మేజర్న్యూస్ :** విద్యార్థుల విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెనగలూరు తాహసిల్దార్ అమరేశ్వరి తెలియజేశారు. మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ లను ఆమె తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్లో ఆవరణం, వంటగది, విద్యార్థులకు వడ్డించే భోజనం, అలాగే వారికి అందించే మెనూ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల పట్ల సిబ్బంది ఎంతో జాగ్రత్తగా వివరించాలని, ముఖ్యంగా పాఠశాల ఆవరణంలో కానీ, హాస్టల్ పరిసరాల్లో కానీ అపరిశుభ్రత ఉండకూడదని,అలాగేప్రభుత్వంఅందించేభోజనం మంచి రుచికరంగా తయారు చేసి విద్యార్థులకు అందించాలని, మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి భోజనం అందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరించాలని ఆమె తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాల సిబ్బంది, హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా చూసుకుంటూ వారిని క్రమశిక్షణతో మెలిగేలా చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# గ్రామాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

– ఎంపీడీవో కృష్ణవేణి స్పష్టం



**బి.కొత్తకోట,మేజరన్యూస్ :** మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని మండలం లోని వేములేటికోట పంచాయతీ, బండమీదపల్లెకు చెందిన మహిళలు ఇటీవల నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశా రు. ఈ సమస్యపై సత్వరమే స్పందించిన ఎంపీడీవో కృష్ణవేణి బుధవారం వేములేటి కోట సర్పంచ్ రవి, ఆర్డబ్ల్యూ ఏఈ హేమ కుమార్,పంచాయతీ సెక్రటరీ సునీతతో కలిసి బండమీదపల్లెని సందర్శించారు.అక్కడ ప్రజలతో కాసేపు మాట్లాడి వారిసమస్యలనుతెలుసుకున్నారు. అదే విధంగా పల్లెలో బోరువేయడానికి అనువైన స్థలాన్ని పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడు తూ ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కిందిస్థాయి అధికారుల ద్వారా తమ దృష్టికి తీసుకురావా లని సూచించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

# మంత్రి నారా లోకేష్ బాబును కలిసిన పఠాన్ ఖాదర్ ఖాన్

– ముస్లిం మైనార్టీలకు అన్నివిధాలా అండగా ఉంటామని హామీ



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబునుబుధవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు,రాయచోటి పరిశీలకులు పఠాన్ ఖాదర్ ఖాన్ మంత్రి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి చర్చించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తనకు రాష్ట్ర హజ్ కమిటీతోపాటు రాయచోటి పరిశీలకులుగా నియమిం చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.ముస్లిం మైనార్టీలకు తగిన రీతిలో న్యాయం చేస్తామని మంత్రి నారా లోకేష్హామీఇవ్వడంజరిగిందన్నారు. ఇటీవల హజ్ యాత్రను ఏపీ బృందం విజయ వంతంగా ముగించుకొని రావడానికి కృషి చేసినందుకు మంత్రి ప్రశంసిం చార న్నారు. మైనారిటీ సంక్షేమం పట్ల మంత్రి చూపి నశ్రద్ధఅభినందనీయమని కొనియాడారు.

# రైతు సేవా కేంద్రం వద్ద సమస్యలు తెలుసుకోవచ్చు

**పుల్లంపేట,మేజర్న్యూస్ :** పుల్లంపేట మండలం రంగంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏడిఏ సుబ్రమణ్యం మణి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హులైన రైతులు ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ వ్యవసాయ రైతు సేవా కేంద్ర కు వెళ్లి తెలుసుకోవాలని, భూమిపైన సమ స్యలు ఉంటే రెవెన్యూ తాహాసిల్దారు అధికారు లను సంప్రదించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసు కోవడం వలన రైతులు కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. ప్రతి రైతు కూడా వేసిన పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని రైతు సేవా కేంద్రం సిబ్బంది వారి పరిధిలో ఉన్న రైతులందరికీ కూడా ఈ పంట నమోదు చేయాలని చెప్పడం జరిగిందన్నారు. పకృతి వ్యవసాయ సిబ్బంది పి .మస్తాన్ మాట్లాడు తూ ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించడం వలనవారికి ఖర్చులు తగ్గించుకొని ఆదాయం పెంచుకోవచ్చు ప్రతి డ్వాక్రా సంఘంలోని సభ్యులందరూ కూడా వారిఇంటి ఆవరణ ములో పెరటి తోటలు వేసుకోవడం వలన కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది.



# నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం..

## సమస్య మీది.. పరిష్కారం మాది - దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం నాయనచెరువుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమం విజయవంతమైంది.ప్రజల నుండి ఆయనకు విశేష స్పందన లభించింది. ఏ గడపకు వెళ్ళినా మహిళలు ఘనంగా స్వాగతిస్తూ తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని అధికారులు సైతం పథకాల పంపిణీలో సహకరిస్తున్నారని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల పంపిణీలో ప్రభుత్వం మీ వెంట ఉందని సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని వారికి అభయమిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం రాష్ట్రం గత వైకాపా పాలనతో అప్పుల్లో ఉన్నా ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో మహిళలు కర్పూర హారతులు, పూల వర్షంతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నాయకులు కె.వి రమణ, జనార్దన్ రెడ్డి, సుబ్బి నాయుడు, నాగిరెడ్డి,రవి, చంద్ర, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, కెఎస్-ఎస్ సభ్యులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని వెలుగు కార్యాలయంలో జేఎల్ఎంబిసి జాయింట్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అన్ని బ్యాంకులు అధికారులు ఏపీఎంలో అగ్రికల్చర్ ఆఫీసర్లతో పాటు నాబార్డ్ డీడియం విజయ్ విహారి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగార్జున, డిఆర్డిఏ మెప్మా అధికారులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన కెసిసి రుణాల రెన్యువల్ పిఎం పసల్ బీమా యోజన స్టాండప్ ఇండియా, డోక్రా సంఘాలకు రుణాల మంజూరు వంటి విషయాలపై నిర్దేశించిన టార్గెట్లు పురోగతిపై బ్యాంకు అధికారులతో చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగార్జున మాట్లాడుతూ ఉద్యిమే వర్క్ షాప్ ధర ఉపాధి అవకాశాలు సృష్టించడం జరుగుతుందని అవసరమైనవారుసంప్రదించాలని తెలిపారు. ఎంటర్ పెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం స్టాండ్ అఫ్ ఇండియా ఎం ఎస్ ఎం ఈ లోన్స్ పిఎంఈ జిపి లోన్స్ వంటి ద్వారా రుణాలు శిక్షణ పొందిన అవకాశాలు సృష్టించాలని అందుకు అవసరమైన రుణాలకు బ్యాంక్అధికారులుసహకరించాలని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పథకాలైన పీఎం ఎస్బిఐ, ఏ జె పిఎం జేజేబీ వై యోజన జెడి వై అకౌంట్లో రికేవైపి జనసరక్ష ఆర్థిక అక్షర కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సోమల రాజు మల్లికార్జున రాజు, ఏపిఎం వసుంధర చంద్రకళ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు .

# సంబేపల్లి మండల ఉపాధ్యక్షుడిగా కేతం రెడ్డి శ్రీధర్ ఏకగ్రీవం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండల ఉపాధ్యక్షుడిగా కేతంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు లక్ష్మీప్రసాద్ ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో. భారీ బందోబస్తు నడుమ సంబేపల్లి మండల ఉపాధ్యక్ష ఏన్నిక జరిగింది.. కట్టుదిట్టంగా ఏన్నికల అధికారులు ఏన్నికలు నిర్వహించారు. గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఎన్నికలకు నారాయణరెడ్డి పల్లి ఎంపిటిసి డేరంగుల రమాదేవి, రౌతుకుంట ఎంపిటిసి వుడేం చిన్న భద్రయ్య, నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గుండ్లూరు రమాదేవి, శేట్టిపల్లి ఎంపిటిసి మూడే సీతమ్మ, గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డి .దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మ లు హాజరుకాగా దేవపట్ల ఎంపిటిసి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, ప్రకాష్ నగర్ కాలనీ ఎంపిటిసి కేతంరేడ్డి వరలక్ష్మి, సోమవరం ఎంపిటిసి పోతురి రవీంద్ర నాయుడు, సదిపిరాళ్ళపల్లి ఎంపిటిసి గోర్ల హరిత, అడవికమ్మపల్లి ఎంపిటిసి యాట రామరాజు గైర్హాజరయ్యారు. 11 మందిలో 6 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు కోరం



ఉండటంతో నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గూండ్లూరి రమాదేవి ప్రతిపాదన మేరకు గున్నికుంట్ల ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి పోటీలో నిలిచారు. దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మ, నారాయణరెడ్డిపల్లి ఎంపిటిసి డేరంగుల రాజకుమారి లు బలపరిచారు. మరోకరు పోటి చేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో శ్రీధర్ రెడ్డి ను వైస్ ఎంపిపిగా ఏన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎంపీకు సహకరించిన వైసిపినాయకులకు ఎంపీటీసీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులకు ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** రైతులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా కూటమి ప్రభుత్వం సహకారం అందించడం సంతోషంగా ఉందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల నాగిరెడ్డి వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలత తెలిపారు. బుధవారం నాగిరెడ్డి గారి పల్లె గ్రామం పోతువాండ్ల పల్లెలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పంటల సాగులోపిచికారి కి కావలసిన డ్రోన్ పరికరాన్ని రైతు శివారెడ్డికి 80% సబ్సిడీతో కూటమిప్రభుత్వం అందించిందని తెలిపారు. రైతుకు అందించిన డ్రోన్ పనితనాన్ని స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమపథకాలపైడోర్టుడోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ గళం కోఆర్డినేటర్ మండిపల్లి సిద్ధారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి,, ఏనుగొండ నరసిం హులు కాటంరాజు, ఆలం సాబ్, ఏ ఈ ఓ వెంకట రమణ గ్రామ వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పీసీఎల్ లో అవగాహన డ్రిల్ ప్రోగ్రాం

## ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్య



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట సమీపాన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్లాంట్ లో బుధవారం బాంబు బెదిరింపు పై అవగాహన డ్రిల్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ ఆర్, అడిషనల్ ఎస్పీ రమణయ్య మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల సమయంలో ఉద్యోగస్తులు అప్రమత్తత ను పెంచడం భద్రత ప్రమాణాల చర్యలపై అవగాహన కల్పించామని ప్రతి ఉద్యోగి సమిష్టిగా స్పందించి బాంబు బెదిరింపు అవగాహన డ్రిల్ ప్రోగ్రాం లో ప్రమాదవశాత్తు బాంబు బెదిరింపులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అద్భుతంగా చేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషన్ డిఎస్పి శ్రీనివాసులు, డిపో మేనేజర్, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో బిట్స్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**రాయచోటి రూరల్ ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం బండపల్లి వద్ద ఉన్నబిట్స్ఇంజనీరింగ్కళాశాలలో ఇంజనీరింగ్మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూని వర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని బిట్స్ విద్యా సంస్థల చైర్మన్ మన్నూరు భాస్కర్తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంజనీరింగ్ విభాగంలోపలువురుమంచి ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఫలితాల సాధనలో భాగమైనఅధ్యాపకులనుఅభినందిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ మరియు ఉపాధిభరోసాకల్పించడానికిమౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగాతీసుకునిమిగిలినవిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేయాలని, క్రమ శిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలనిసూచించారు.ప్రతిభ కనబరిచినవిద్యార్థులను ఆయన అభినందించారు.





సూర్య
www.suryaa.com
గురువారం
17 జూలై 2025

# నా కుమారుడి వివాహానికి హాజరుకండి

– మంత్రి అనగానికి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ ఆహ్వానం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఈనెల 30,31వ తేదీ బెంగళూరులో జరిగే తన కుమారుడు జి.శ్రీకాంత్ వివాహానికి హాజరుకావాలని ఏపీ రెవెన్యూ,స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆహ్వానించారు.ఈ మేరకు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేని మంత్రి ఆప్యాయంగా పలకరించారు.అదేవిధంగా మంత్రితో తనకున్న అనుబంధాన్ని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ గుర్తుచేసుకున్నారు.అంతేకాకుండా వివాహా వేడుకకు హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారని జి.శంకర్ యాదవ్ తెలిపారు.

# నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

– సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు,ఉపాధ్యక్షులు డి.వెంకట్రామయ్య



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుండి మున్సిపల్ కార్మి కులు సమ్మె కొనసాగిస్తున్నారని,ఇందులోభాగంగా నేటి (గురువారం) నుండి బి.కొత్తకోట నగర పంచాయతీ కార్మికులు కూడా నిరవధిక సమ్మలో పాల్గొంటారని సిఐ టియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు డి.వెంకట్రా మయ్య పేర్కొన్నారు. బుధవారం బి.కొత్తకోట నగర పంచాయతీ నగర కార్యాలయం నందు నగర పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.కావున మన హక్కుల సాధన కోసం జరిగే సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు

– మదనపల్లెలో శోభాయమానంగా రథోత్సవం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర మదనపల్లిలో బుధవారం కన్నులపండుగలా జరిగింది.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ రథోత్సవం పట్టణ పురవీధుల్లో అత్యంత వైభవంగా జరిగింది.పుంగనూరు రోడ్ బైపాస్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ఈ రథ యాత్ర నిమ్మనపల్లి సర్కిల్,చిత్తూరు బస్టాండ్, బెంగళూరు బస్టాండు,ఎన్‌టీఆర్ సర్కిల్, నీరు గట్టువారిపల్లి, చౌడేశ్వరి కళ్యాణ మండపం, చౌడేశ్వరి దేవాలయం,గొల్లపల్లి సర్కిల్,ఆర్టీసీ బస్టాండు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. కోలాటాలు, మంగళ వాయిద్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో రథయాత్ర శోభాయమానంగా సాగింది .దీంతో మదనపల్లి పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.పట్టణ ప్రజలు సాయిబాబా రథయాత్రను తిలకించి పులకించారు.ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారని శ్రీ సత్యసాయి సేవా సమితి మదనపల్లి వారు వెల్లడించారు.






# అత్యంత వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతర

– హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ – ఘనస్వాగతం పలికిన భానుప్రకాష్ రెడ్డి,గోపినాథ్ రెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని పొన్నీటిపాళ్యం పంచాయతీ రామిరెడ్డిపల్లిలో వెలసిన గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర అత్యంత వైభవంగా జరిగింది.ఈ జాతరకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు.ముందుగా స్థానిక వైసిపి నాయకులు భానుప్రకాష్ రెడ్డి,గోపినాథ్ రెడ్డి ఆద్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహమ్మదుకు ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధప్రసాదాలు స్వీకరించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డితోకలిసి భానుప్రకాష్ రెడ్డి, గోపినాద్ రెడ్డి ఇంట విందు భోజనం చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలతో కలువిడిగా మాట్లాడారు.ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై ప్రజలలో ఎలాంటి స్పందన వుంది,పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబునాయుడు మధ్య ప్రజలలో ఎలాంటి చర్చలు జరుగుతున్నాయో ఆరా తీశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ముత్యాలమ్మ కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆనందంగా జీవించాలన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిప్పిలి నరసింహారెడ్డి,బాబి,ఈశ్వర్ నాయక్,అనంత మునిశేఖర్,బైసాని చంద్రారెడ్డి,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,కొత్తపల్లె మహేష్ బాబు,యువనాయకుడు పవన్ తేజ,రేవతి, నరసింహులు, శ్రీకాంత్, చిన్న, అపర్ణ, మంజులమ్మ,శారదరెడ్డి,నాగమణి,యూనస్,జబీవుల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వేరుశనగకు పంటను దెబ్బతీసిన వర్షాభావ పరిస్థితులు

– రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి – సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సింగం రామకృష్ణా రెడ్డి డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వర్షాభావ పరిస్థితులతో వేరుశనగకు తీవ్రనష్టం వాటిల్లిందని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం ముదివేడు క్రాస్ వద్ద బుధవారం ఆయన దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలిం చారు. ఈ సందర్బంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ పలువురు రైతులు ఈ ఏడాది వేరుశనగ పంట సాగుచేశారని,విత్తనాల ధరలు పెరగడం, ఖర్చుతో కూడిన ఈ సాగు రైతులపై తీవ్రమైన భారం మోపిందన్నారు. అయితే సరైన సమయంలో వర్షాలు కురవకపో వడంతో పంట ఎండిపోయి రైతులు తీవ్రనష్టాన్ని ఎదుర్కొంటు న్నారు.ఈ విషయాన్ని బాధిత రైతులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వర్షాన్ని నమ్ముకొని సాగుచేసిన రైతులు తీవ్రంగానష్టపోయారని,వీరికి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలనిడిమాండ్‌చేశారు.గతంలోకాంగ్రెస్‌ప్రభుత్వంలో రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండే విధానాలు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతుల బతుకు వెలుగులు వస్తాయని పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు ఏపీసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.రైతుకు ధైర్యం చెప్పే నాయకత్వం షర్మిలదేన్నారు.ఆమె నాయకత్వంలోనే రాష్ట్రంలో రైతులకు న్యాయం జరిగే రోజులు తొందర్లోనే ఉన్నాయన్నారు.రైతుల పక్షాన నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా రామకృష్ణా రెడ్డికి పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికే సర్టిఫికెట్ కోర్స్

– పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : యువతలో నైపుణ్యాలని పెంపొందించడం కోసం సర్టిఫికెట్ కోర్సును యూనిసెఫ్ డిజిటల్ ప్రోడక్టివిటీ, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంటుపై యూత్ స్కిల్ సహకారంతో అందజేయడం జరుగుతోందని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ స్పష్టం చేశారు. పోర్డ్ సంస్థ ఆదర్వంలో సర్టిఫికెట్ కోర్స్ ఇవ్వడం జరుగుతున్నదని లలితమ్మ తెలిపారు.స్థానిక జ్ఞానాంబికా కళాశాలలో పోర్డ్ సంస్థ ఆదర్వంలో యూనిసెఫ్ ద్వారా డిజిటల్ ప్రోడక్టివిటీ,ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ గురించి విద్యార్థి యువతకు నైపుణ్యాన్ని పెంపోందించడం కోసం సర్టిఫికెట్ కోర్సుపై అవగాహన,శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 1100 విద్యార్థులు హజరయ్యారు. ఇప్పటికే విశ్వం కళాశాల,శ్రీనివాస డిగ్రీ కాలేజీ,కృష్ణారెడ్డి సిద్దార్థ కాలేజీ,డిజిటల్ సర్టిఫికెట్ కోర్స్ ఇవ్వడమైందని,విల్ ప్లానింగ్ 10 వేల మంది స్టూడెంట్స్ ట్రైనింగ్ ఇవ్వాలని అన్నమయ్య జిల్లా స్థాయిలో ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ శిక్షణ వలన విద్యార్థులకు మంచి జ్ఞానం లభింస్తుందని,జాబ్స్ ఇంటర్వ్యూలకి వెళ్ళినపుడు ఈ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ సిబ్బంది హేమంత్ కుమార్, సుభాషిణి, అల్తాఫ్,జలజాక్షి,జయలక్ష్మి,నరసింహులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకు తాళ్లపాక అభివృద్ధి పట్టదా..?



– పీసీసీ మాజీ అధికార ప్రతినిధి పూల భాస్కర్

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కి ప్రియ భక్తుడైన శ్రీమన్ తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామాన్ని ఎన్ని సంవత్సరాలు అయినా ఎన్ని ప్రభుత్వాలు మారినా తాళ్లపాక అభివృద్ధి పై ప్రభుత్వాలు కన్నెత్తి చూడటం లేదని పిసిసి మాజీ అధికార ప్రతినిధి పూల భాస్కర్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కానీ నాయకులకు తాళ్లపాక గ్రామం కనిపించడం లేదా అని దాని అభివృద్ధి పట్టదా అని ప్రశ్నిస్తున్నాను అన్నారు. తాళ్లపాక గ్రామ చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా పనులు చేపడుతుంటే అన్నమయ్య పూజలు చేసిన వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన శివలింగం వెలుగు చూస్తే రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమ్మనాథరెడ్డి కానీ, టిడిపి, జనసేన పార్టీ నాయకులుగానితాళ్లపాకవైపుకన్నెత్తి చూడకపోవడందారుణం అన్నారు. ప్రతి సంవత్సరం గోవింద మాలలు వేసి అన్నమయ్య కాలిబాట ద్వారావేలాదిమందిభక్తులతోకలిసి పాద యాత్ర చేస్తూ అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామాన్ని, అన్నమయ్య కాలిబాటను అభివృద్ధి చేపిస్తామని చెబుతూ తాళ్లపాకలో వెలుగు చూసిన శివలింగం వద్దకు వెళ్లి పరిశీలించి ఆ ప్రాంత అభివృద్ధిపై టీటీడీ దృష్టికి తీసుకెళ్లకపోవడం చూస్తే ఆయనకు తాళ్లపాకపై, అన్నమాచార్యులపై ఎంతటి ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. ఇకపోతే కూటమి ప్రభుత్వాలైన జనసేన టిడిపి రాజంపేట నాయకులు ఏళ్ల చరిత్ర కలిగిన శివలింగం బయటపడితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా వచ్చి పరిశీలించక పోవడందారుణంఅన్నారు.బిజెపి నాయకులు , తాళ్లపాక గ్రామస్తులు గ్రామ అభివృద్ధిపై పదేపదే టిటిడిఅధికారులనుకలుస్తూ వినతి పత్రాలు అందజేస్తున్నప్పటికీ ఇటు ఎమ్మెల్యేతో పాటు వైసిపి,టిడిపి,జనసేననేతలుతాళ్లపాక అభివృద్ధిపై స్పందించకపోవడం పట్ల ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా నాయకులు ఈలనాటి శివలింగాన్నిసందర్శించితాళ్లపాకగ్రామ అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో బుడుగుంటపల్లి పంచాయతీ నందు “సుపరిపాలనకు తొలి అడుగు – డోర్ టు డోర్ కార్యక్రమం రైల్వేకోడూరు మండలంలోని బుడిగుంటపల్లి పంచాయతీ నందు “సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం” బుధవారం నాడు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కుడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు. సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దాకా సమర్థవంతంగా చేర్చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన అంటే మాటలకాదు... అది కేవలం ఒక్క చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యపడుతుంది. ఇలా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, సమస్యలను పరిష్కరిం చడం మా ధ్యేయం” అని అన్నారు. ప్రజల అవసరాలను బట్టి తక్షణ చర్యలు తీసుకునేందుకు సమర్పితంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. పవర్ సప్లై, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పింఛన్లు వంటి సమస్యలపై గ్రామస్తులు వెల్లడించిన అంశాలను సంబంధిత అధికారులతో తక్షణమే చెర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,యువత,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలోనికస్తూరిబా గాంధీ గురు కుల బాలికల పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు, తో పాటు తాసిల్దార్ మహబూబ్ చాంద్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను వారు పరిశీలించారు. విద్యార్థినిలకు ఏవైనా అసౌకర్యాలు ఉన్నాయా అని వారు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అన్న అంశంపై వారు విద్యార్థుల నుండి ఆరా తీశారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వాతావరణ బీమా గడువు పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** వాతావరణ బీమా గడువు పెంచి కరువు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా రైతు సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి అన్నారు. ఈరోజు కలెక్టర్ ఆఫీసు దగ్గర అగ్రికల్చర్ జెడి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రంలో కనపరిచినటువంటి డిమాండ్లు బ్యాంకుల దగ్గర క్రాప్ లోన్లు తీసుకున్నటువంటి రైతు రుణాలను రెన్యువల్ చేసుకోలేని పరిస్థితుల్లో కొన్ని లోన్లు పెండింగ్లో ఉన్న దానివలన వాతావరణ బీమా జూలై 15 కు అయిపోయిందని ప్రభుత్వాలు తెలియజేయడం జరిగింది. అయితే మేము రైతు సంఘంగా ఆగస్టు 15 తేదీకి గడువు ఇయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుచున్నామన్నారు. రైతులకు వచ్చినటువంటి కష్టాలు మరెవరికి రాకూడదు అన్నమయ్య జిల్లాలో కరువు ఒక వైపున అకాల వర్షాలతో మరి వైపున పెట్టిన పంట చేతికి రాక వచ్చిన పంట గిట్టుబాటు ధర లేక రైతు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ జిల్లాకు వెంటాడుతుందని రైతు సంఘం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకటే డిమాండ్ చేస్తున్నాం బ్యాంకులలో రెన్యువల్స్ చేస్తామా అంటే కనీసం రైతులు వడ్డీ కట్టే పరిస్థితి కూడా లేని దుస్థితిలో ఇబ్బంది పడుతున్నారు. అందుకుగాను ఈ గడువు కోరుతున్నాము. కూటమి ప్రభుత్వం రైతులపైనదయాద్దైచనాలుఉంచి రైతుకు ఖరీఫ్ సీజన్కు సంబంధించిన బడిన పెట్టుబడులు సహాయం కింద అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 20000 రూపాయలు ఈ నెల లోపల రైతుల ఖాతాలకు జమచేసి రైతులకు విత్తనములు కానీ ఎరువులు మందులు 90%తో సబ్సిడీ మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కూటమిపైన ఉందని మేము తెలియజేస్తూ బ్యాంకులు దగ్గర తీసుకున్న లోన్లు కూడా మాఫీ చేసి రైతులకు మరి రుణాలు మంజూరు చేస్తే బాగుంటుందని మేము కూటమి ప్రభుత్వానికి మరి మరి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామాపురం మండలం అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షబ్బీర్,ఉపాధ్యక్షుడు సయ్యద్ పాల్గొనడం జరిగింది.



# బిసి గురుకులం పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు



**నందలూరు మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందలూరు మండల తహసీల్దార్ అమరేశ్వరి మండల ఎంపీడీవో రాధాకృష్ణ రెవెన్యూ అధికారి సుశీల్ కుమార్ కలసి బి. సి. గురుకులం పాఠశాల ను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థినులకు మధ్యాహ్నం డొక్కా సీతమ్మ భోజన పథకం అమలు తీరుపై, వంట గదినీ పరిశీలించారు. విద్యార్థినులతో కలసి భోజనం చేశారు.ప్రస్తుతకూటమిప్రభుత్వంలో విద్యార్థుల కు మంచి పౌష్టిక ఆహారం అందించేలా కృషి చేస్తుందని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య అంచాల్సిన భాధ్యత పై కూడా నెలకు ఒకసారి మండల అధికారులు పర్యవేక్షిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.జె.పి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి, అధ్యాపకులు,నాన్ టీచింగ్ స్టాఫ్‌పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి జెసిఆర్ తోనే సాధ్యం

టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తోనే సాధ్యమని తంబళ్లపల్లె మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ధీమాగా చెప్పారు. బుధవారం జేసీఆర్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమానికి టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. మసీదు వీధి, కృష్ణానగర్, విశ్వనాథ వీధి, వెంకటేశ్వర వీధిలలో టిడిపి, కూటమి నాయకులు ఏడాది కూటమిపాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ప్రజలు తంబళ్లపల్లెలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అందడం తోపాటు ప్రశాంత జీవితం గడుపుతున్నామని రాష్ట్రంలో చంద్రబాబు పాలన తోపాటు తంబళ్లపల్లె అభివృద్ధికి జయచంద్ర రెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఆయన వెంట మహిళా నాయకురాలు సిద్ధమ్మ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు,మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడురామాంజులు,రషీద్‌భాషా, మునాఫ్, ఐసుల కిట్ట కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరూ పాటించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ మనీషా

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో పరిశుభ్రత అందరూ పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ మనీషా కోరారు. బుధవారం నాడు యర్రంరాజుగారి పల్లి జిలాపరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఒడివీడు గ్రామ సమాఖ్య 2 జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంభం ఆరోగ్యాంగా ఉంటేనే ఆధాయం వస్తుందన్నారు. ప్రతినెలా మహిళా సమస్యలపై మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీయం ఖాదర్ వలి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలన్ని ఏ గ్రేడులోఉండాలన్నారు. సంఘాల స్థితిగతులపై చర్చించారు. వార్షిక నివేదిక చదివి వినిపించినఅనంతరం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకొన్నారు. సమాఖ్య అధ్యక్షురాలిగా యం. రానెమ్మ, కార్యదర్శిగా ద్రాక్షాయని, కోశాధికారిగా శ్రావని ఎంపిక య్యారు. ఈ కార్యక్రమంలో సీసీ కృష్ణయ్య, విఓఏ మహేశ్వరీ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోంది

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘా స్వరూప్, నైడియా దేవి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, సిపిఓ వెంకట్,డిపిఓ రాధమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో విజన్ - 2047 లో భాగంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) తదితర అంశాలపై, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా రాష్ట్ర సమగ్ర టీం సభ్యురాలు రంజు కుమారి ఓరియంటేషన్ కార్యక్రమం లో పాపులేషన్ మేనేజ్మెంట్ మరియు పర్ఫామెన్స్ ఇండికేటర్స్ సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ స్థానంలో ఉన్న ప్రాంతమని పి-4 ప్రోగ్రాంఈ జిల్లాకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. బంగారు కుటుంబాల జాబితాను గ్రామసభల నిర్వహణకు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని గ్రామసభలు నిర్వహించాలని,బంగారుకుటుంబంఅవసరాలను అంచనా వేయడానికి సర్వేలు చేపట్టాలని,గ్రామసభ ధ్రువీకరణ అవసరాలఅంచనాసర్వే చేపట్టాలని, పి-4 పోర్టల్ నందు చేపట్టిన మార్పులు,స్వర్ణ ఆంధ్ర పి 4 ఫౌండేషన్‌లో రాష్ట్ర జనరల్‌బాడీ,జిల్లా చాప్టర్, నియోజకవర్గ చాప్టర్ కూర్పు తదితరవిషయాలనుఅధికారులకుతెలియజేశారు. స్వర్ణాంధ్ర విజన్ మానిటింగ్ డాష్ బోర్డు గ్రామ స్థాయిలో తయారు చేయడం జరుగుతుందిని, మం డల, మున్సిపాలిటీ పరిధిలో పరిశీలించడం జరుగు తుందని, నియోజకవర్గం లోఎమ్మెల్యేచైర్మన్‌గాప్రత్యేకఅధికారులుపర్యవేక్షణ అధికారులుగా ఉంటారని, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ మంత్రి చైర్మన్‌గా, పార్లమెంటు సభ్యులు వైస్ చైర్మన్‌గా మరియు జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉంటారని,రాష్ట్ర లైన్ డిపార్ట్మెంట్‌లలో లైన్ విభాగాలు జిల్లా, రాష్ట్ర శాఖ నిర్దిష్ట డేటాను సమన్వయం సమీక్ష కోసం తుది నిర్ణయం తీసుకుంటాయి. రాష్ట్ర విభాగాల డేటాను ప్రధానకార్యదర్శి పరిరక్షించడంజరుగుతుందని, రాష్ట్ర ముఖ్య మంత్రి డాష్ బోర్డు ద్వారా డిపార్ట్మెంట్‌వారిగా కేపీఎల్ పరిరక్షించడం జరుగుతుందనిఅన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్‌లుమేఘస్వరూప్,నైడియాదేవి,ఆర్డీవోఏ శ్రీని వాస్, సిపిఓ,డిపిఓ రాధమ్మ,వివిధ శాఖల జిల్లా అధికా రులు, ఎంపీడీవోలు, యూనిట్ల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

మన గ్రామం మన ప్రజలు - ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి గ్రామపంచాయతీ స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా ముందుకు వెళతామని చిట్వేలు ఉప సర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అధికారుల సహకారం తీసు కుంటామనిఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. వేసవికాలంలో ఎక్కడే కానీ త్రాగునీటి సమస్య గ్రామంలో తలెత్తకుండా చూసామన్నారు. స్వచ్ఛతకు మారుపేరుగా గ్రామంలో పొడి చెత్త తడి చెత్తను తీసివేయడంలో ప్రత్యేక చొరవ చూపించామన్నారు. ప్రజలసమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు కూడా గ్రామపంచాయతీలో ముందుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. భారతదేశంలోనే మన గ్రామానికి గుర్తింపు తెచ్చిన ఘనత ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా స్వచ్ఛ కార్యక్రమములో పాల్గొంటూ శుభ్రత పరిశుభ్రత అన్న మాటకు కట్టుబడి చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల సహకారంతోనే ఇవన్నీ సాధ్యమయ్యే అని ఈ సందర్భంగా చిట్వేలి గ్రామపంచాయతీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుపరిపాలన ఏడాదిలో ఎన్నో మైలు రాళ్లు

మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** ఏడాది సుపరిపాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించామని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాలరాజు పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీపార్లమెంట్‌అధ్యక్షులు జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుర్రప్ప గారి పల్లి గ్రామం బెజవాడ హరిజనవాడలో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి ఏడాది తొలి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను పూర్తి చేసుకుంటూ ,ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టడం జరిగిందంటూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ గ్రామస్తుల తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ,గత ప్రభుత్వంలో గాడి తప్పిన పాలన ను సరిదిద్ది ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వీరామృత నాయుడు, యూనిట్ ఇంచార్జ్ రెడ్డయ్య రాజు, బూతు ఇంచార్జి నాగప్ప నాయుడు, యువ నాయకులు సాయి, మహేష్, వెంకటరమణ, సంజీవ, రెడ్డి శీను, రెడ్డి మోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణచైతన్య కళాశాల వివాదంపై సోషియల్ వెల్ఫేర్ డీడీ విచారణ

- ఏకపక్ష విచారణ అంటూ ఓ వర్గం సభ్యుల ఆరోపణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగన్నగారిపల్లి నందు నిర్వహిస్తున్న కృష్ణచైతన్య నర్సింగ్ అండ్ ఫార్మసీ కళాశాల యాజమాన్యంలోని ఇరువర్గాల మధ్య వివాదం తారాస్థాయికి చేరుకుంది. కళాశాలలో ఆదిపత్యం కోసం ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటుండడంతో ఈ కళాశాల యాజమాన్య తీరు వివాదాస్పదంగా మారుతోంది. ఈ క్రమంలో కళాశాలలో తలెత్తిన వివాదంపై విచారణ చేపట్టేందుకు సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ బుధవారం కళశాలకు చేరుకున్నారు. ఈ సమయంలో కళాశాలలోని ఓ వర్గానికి చెందిన కృష్ణారెడ్డిని మాత్రమే డీడీ విచారణకు అనుమతించారంటూ మరో వర్గం,సొసైటీ సభ్యులైన మల్లికార్జున రెడ్డి,గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డిలు ఆరోపించారు. కళాశాల గేట్లు మూసేసి ఎవరినీ లోనికి అనుమతించకుండా డీడీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచే ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులను కృష్ణారెడ్డి వర్గానికి చెందిన వారి ఖాతాలకు జమ చేసేలా డీడీ ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో ఇదే డీడీ ఏకపక్షంగా వ్యవహరించడంతో తాము ఆయనపై హైకోర్టులో కేసు కూడా వేశామన్నారు. గతంలో పలుమార్లు ఇన్స్ పెక్షన్ జరిగిన సమయంలో సొసైటీలోని ఇరువర్గాలకు చెందిన సభ్యుల సమక్షంలో జరిగేవని,ఇప్పుడు మాత్రం ఎందుకు ఏకపక్షంగా నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. దీనిపై న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. కాగా సోషియల్ వెల్ఫేర్ డీడీ మీడియాను సైతం అనుమతించకపోవడంతో కళాశాలలో ఏమి మతలబు జరుగుతోందోనన్న మీమాంశ నెలకొంది.

# గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

ఎంపీడీవో థామస్ రాజా



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లో తాగునీటి సమస్యల ను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేయాలని కార్యదర్శులను ఎంపీడీవో థామస్ రాజా ఆదేశించారు. బుధవారం పరసతోపు పంచాయతీ బూదలవారిపల్లె లో తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు ఎంపీడీవోకు మొరపెట్టుకున్నారు. ఆయన వెంటనే స్పందించి ఆ గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారానికి మోటారు మరమ్మత్తులతోపాటు పశువులకు తాగునీటి తొట్టెను వెంటనే నిర్మించాలని బోర్ మెకానిక్ మాధవరెడ్డి,ఏపీవో అంజనప్ప కు సూచించారు. అదేవిధంగా మండలంలో తాగునీటి సమస్యలపై సంబంధిత సచివాలయ కార్యదర్శులుఅప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించితాగునీటి సమస్యలు వస్తే వెంటనే పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. తాగునీటి సమస్యపై స్పందించిన తీరుపై ఎంపీడీవో థామస్ రాజాను బూదలవారిపల్లె గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664